క్లుప్తంగా

పెద్దవూర ఎంపీఓగా సుధీర్‌కుమార్



పెద్దవూర : మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ)గా సుధీర్‌కుమార్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రస్తుతం త్రిపురారం మండలం ఎంపీఓగా పనిచేస్తుండగా, పెద్దవూరకు ఎంపీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేసిన కె.విజయకుమారి ఆరు నెలల క్రితం హాలియా ఎంపీఓగా బదిలీపై వెళ్లారు. అప్పటినుంచి పెద్దవూరలో ఎంపీఓ పోస్టు ఖాళీగా ఉంది.

బంద్‌కు సహకరించాలి

మిర్యాలగూడ అర్బన్ : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ సోమవారం చేపట్టే భారత్ బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఉపసంహరించుకునే వరకు చేపట్టే పోరాటానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట నాయకులు బొప్పని నరగేష్, సురేష్, రామారావునాయక్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు రమావత్ దేవోజీనాయక్ కోరారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ట్రైకార్ చైర్మన్‌గా నియామకమైన బెల్లయ్యనాయక్ సన్మాన సభకు బంజార నాయకులు, విద్యార్థి, ఉద్యోగ, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. బంజారాల మాతృభాష గోర్‌బోలీని రాజ్యాంగంలోని ఆర్టికల్ 8లో అధికార భాషగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్‌నాయక్, ముడావత్ జగ్రుబావోజీ, రమావత్ రాముునాయక్, కొర్ర భీమా, ధనావత్ సైదా, రమావత్ బాబు, సీతారాం, అంజి తదితరులు పాల్గొన్నారు.

31లోగా ఆటల పోటీలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓలు సైదానాయక్, చత్రునాయక్

హుజూర్‌నగర్ : ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో భాగంగా 14 నుంచి 17 ఏళ్ల లోపు బాలబాలికల మండల స్థాయి ఆటల పోటీలను ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని ఎంఈఓలు సైదానాయక్, చత్రునాయక్‌లు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని క్యాంపు హై స్కూల్‌లో నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను సెప్టెంబర్ 15 లోపు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దేవిశెట్టి రవి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సాదం పుల్లమ్మ కళా వేదిక ప్రారంభం



కళావేదికను ప్రారంభిస్తున్న దాతలు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ లో ఆ కళాశాల రిటైర్డు అధ్యాపకుడు సాదం ఆదినారాయణ తన సతీమణి సాదం పుల్లమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన కళావేదికను మంగళవారం ప్రారంభించారు. ఆదినారాయణ కుమారులు సాదం కోటేశ్వరరావు, శ్రీనివాసరావులు కళావేదిక నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందజేయగా, కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పలువురు దాతలు సహకరించారు. ఈ సందర్భంగా దాతలకు కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు, ఉష, విజయకుమారి, శైలజ, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికే ప్రాధాన్యం

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలో ప్రజారోగ్యానికే అధిక పాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో చేపడుతున్న ఫీవర్ సర్వే, పారిశుద్ధ్య పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాకుబ్‌పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి.. సంరక్షణ మరచి

- ఎండుతున్న వనమహోత్సవం మొక్కలు
- ట్రీ గార్డుల ఏర్పాటులో జాప్యం
- కనీసం 20శాతం బతకని పరిస్థితి



డిండి నర్సరీలో పెంచుతున్న మొక్కలు



విత్తనోత్పత్తి కేంద్రం సమీపంలో ఎండిపోతున్న మొక్కలు

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న హరితహారం ప్రస్తుతం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది వానాకాలంలో మండలంలోని గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీ స్థలంలో మొక్కలు నాటుతున్నారు. ఇందుకుగాను మండలంలోని ప్రతి గ్రామపంచాయితీలో 5500 చొప్పున 38 గ్రామపంచాయతీల్లో బహున్న,కానుగ,గుల్‌మోహర్, మునగ, సీమతంగేడు, ఖర్జూర, దానిమ్మ, మందారం వంటి వివిధ రకాల 2,09,000 మొక్కలు పెంచారు.

90,600 మొక్కల లక్ష్యం

మండలంలో మొత్తం 90,060 మొక్కలు నాటాలనే లక్ష్యాన్ని జిల్లా ఉన్నతాధికారులు సంబంధితాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో గత నెలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ప్రాంభించిన మండలాధికారులు ప్రస్తుతం వరకు 74,200 మొక్కలు నాటి దాదాపు 82శాతం పూర్తి చేసినట్లు వారు పేర్కొంటున్నారు. కానీ నాటిన మొక్కలకు ఎక్కడా కూడా ట్రీగాడ్ ఏర్పాటు చేయడం, సరిసడా నీరందించడంలో సంబంధితాధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీంతో ప్రతి ఏటా మండలానికి నిర్దేశించిన లక్ష్మానికి మించి మొక్కలు నాటినప్పటికీ వాటిలో కనీసం 20శాతం కూడా ఎదుగక పోవడంతో ప్రజాధనం వృథా అవుతుందని ప్రజల నుంచి బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ విత్తనోత్పత్తి కేంద్రం, ఆదర్శ పాఠశాల వద్ద ఇటీవల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ నాటిన మొక్కలకు ఎలాంటి ట్రీగార్డ్‌లు ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేయడంతో మొక్కల ఆకులు మొకలు తినడంతో ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి నాటిన మొక్కలు బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టేల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొక్క బతికేలా చూడాలి



హరితహార కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలి. హరితహారంపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

– జహంగీర్, ఎర్రారం

ప్రజాధనం వృథాకావొద్దు



హరితహారం మొక్కలు చనిపోకుండా వనసంరక్షణ సేవకుల ద్వారా తగు చర్యలు చేపట్టాలి. నాటిన మొక్కల్లో కనీసం 60శాతమైన బతికించి ప్రజాధనం వృథాకాకుండా అధికారులు చూసుకోవాలి.

– గిరమోని శ్రీను, డిండి

సంరక్షణ చర్యలు చేపడుతాం



నాటిన మొక్కలు బతికేందుకు సంరక్షణ చర్యలు చేపడుతున్నాం. మొక్కలు ఎదుగుదలకు సంబంధితాధికారులకు తమవంతుగా ప్రజలు సహకరించాలి.

– ఎస్.డానియల్, ఎంపీడీఓ, డిండి

మొక్కలు విరివిగా నాటాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వేల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా కీర్తి రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను ఎమ్మెల్యే నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, కీర్తి రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం రేపాల అంతయ్య, రేపాల పురుషోత్తం, చీదళ్ల చంద్రశేఖర్, శ్రీపతి రవికుమార్, రేపాల వెంకటేశ్, రైస్ మిల్లర్స్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, వెంకటరమణచౌదరి, మంచుకొండ వెంకటేశ్వర్లు, గుడిపాటి నవీన్, రాజేందర్, కర్నాటి లక్ష్మీనారాయణ, పందరి రవీందర్, రంగా రంజిత్, శ్రీధర్, మాశెట్టి శ్రీనివాస్, సురేస్, రంగనాథ్, జనార్దన్, తల్ల అశోక్, రామలింగయాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు లేకుండా చూడాలి

నియోజకవర్గంలోని ప్రజలకు విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ కోతలు లేకుండా ప్రజలకు విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయాలని, లోఓల్టేజీ సమస్య ఉన్న చోట నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ అనేక నిబంధనలు పెడుతూ రుణమాఫీ జాప్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం భేషరతుగా అందరికీ రుణాలు మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు లాలునాయక్, చెనమోని రాములు, వస్కుల సుధాకర్, మల్లేషనాయక్, బాలాజీనాయక్, ఏటి కృష్ణ, గుండాల అంజయ్య, భిక్షపతిజాదవ్, గణేశ్, వినోద్ రాథోడ్, జల్దా భాస్కర్ పాల్గొన్నారు.

డీఎస్-2 తూముకు సాగునీరు విడుదల

సాక్షి ఎఫెక్ట్..



ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

త్రిపురారం : మండలంలోని పెద్ద దేవులపల్లి చెరువు డీఎస్-2 తూముకు మంగళవారం సాగునీరు విడదల కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ సాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దదేవులపల్లి చెరువుకు ఉన్న డీఎస్–2 తూములో రాళ్లు, ఇసుక మేట వేసి సాగునీరు రాకపోవడంతో ఈ నెల 11న అధికారుల నిర్లక్ష్యం రైతులకు కష్టం, 1200 ఎకరాలకు అందని సాగునీరు అనే కథనం సాక్షి పత్రికలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు రైతులతో కలసి తూముకు సమీపంలో మట్టితో రింగ్ ఏర్పాటు చేసి డీఎస్–2 తూములో ఇరుక్కుపోయిన రాయినితీసి సాగునీరు విడుదల చేశారు. రైతుల వినతికి వెంటనే స్పందించిన సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి, ఎన్నెస్పీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దదేవుల పల్లి మాజీ ఎంపీటీసీ అంబటి రాము, రైతులు వెంకన్న, రామయ్య, కృష్ణ, వేణు పాల్గొన్నారు.

దేవరకొండ డిపోను ప్రథమ స్థానంలో నిలపాలి



డిపోలో కేక్ కట్ చేస్తున్న డీఎం, తదితరులు

దేవరకొండ : ఆర్టీసీ కార్మికులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ దేవరకొండ ఆర్టీసీ డిపోను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని దేవరకొండ డిపో మేనేజర్ రమేష్‌బాబు అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా సోమవారం ఆక్యుపెన్సీ రేషియోలో నల్లగొండ రీజియన్‌లో మొదటిస్థానం, రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో దేవరకొండ డిపో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం డిపోలో ఉద్యోగులు, కార్మికులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 143.74శాతం ఆక్యుపెన్సీ రేషియోతో రూ.46.78లక్షల ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దవూర: జిల్లా స్థాయి ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా అవార్డు పొందిన మండలంలోని చలకుర్తి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రమావత్ రామును మంగళవారం శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జిల్లా నుంచి కేవలం రమావత్ రాముకు మాత్రమే ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు వరించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు విజయ్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, అనూష, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎల్లయ్య, శ్రీను, సైదులు పాల్గొన్నారు.



పెద్దవూరలో రామును సన్మానిస్తున్న అధికారులు

రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ



లింగాకర్షక బుట్టలతో రైతులు

వేములపల్లి (మాడుగులపల్లి): పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు మంగళవారం మాడుగులపల్లి మండలంలోని ధర్మాపురంలో రైతులకు టేయర్ క్రాప్ సైన్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు. జాగృతి ప్రాజెక్టులో భాగంగా ఎల్‌డీసీ, దేశపాండే, బాయిర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పత్తిలో వచ్చే గులాబీ రంగు పురుగు నివారణపై ఆయన అవగాహన కల్పించారు. గులాబీ రంగు పురుగు ఉనికిని గుర్తించడానికి లింగాకర్షక బుట్టను అమర్చినట్లయితే తల్లి పురుగులు అందులో పడడాన్ని గమనించి తరువాత పురుగు మందులను పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్లి అఖిలేష్, జొన్నల హరీష్, అంజి, సుధాకర్, ప్రశాంత్, నాగయ్య, కాశయ్య, రామ్మూర్తి, లింగస్వామి, భార్గవ్, మధు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి

పెద్దవూర : వర్షాకాలం ముగిసేవరకు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థాయి అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, మురుగుకాల్వలలో పూడిక తీయించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి, కంపచెట్లను తొలగించాలని సూచించారు. పాత, తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని, ఫాగింగ్ చేయించాలన్నారు. హరితహారం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. గ్రాస్ కటింగ్ మెషిన్‌లను ప్రతి జీపీలో కొనుగోలు చేసి వాడాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీఓ సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు విజయ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, అనిల్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నాగార్జునసాగర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి నందికొండలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఐదో వార్డుకు చెందిన బుయ్యాకార్ లలితబాయికి రూ.26,500లు పైలాన్‌కాలనీ ఏడవ వార్డుకు చెందిన ధారకుసుమకు రూ.30,000ల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే పైలాన్‌కాలనీకి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు షేక్ చందాపాషా మంగళవారం తెల్లవారు జామున మృతిచెందాడు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. వీరి వెంట కౌన్సిలర్ రమేశ్‌జీ, పార్టీనాయకులు చంద్రమౌళి, కొండలు, మసీదురాము, చిన్ని, జిలానీ, అర్జున్, దుబ్బాముత్తయ్య, మత్రునాయక్, రియాజ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



వేములపల్లి : నగదు అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ

వేములపల్లి(మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మందారి సైదులు (35) బ్రెయిన్‌స్ట్రోక్‌తో మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.50వేలను మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు ద్వారా అందించారు. ఈ సందర్భంగా పుల్లెంల సైదులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నాగరాజు, జాన్‌రెడ్డి, పరమేష్, హరీష్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



త్రిపురారం : స్నేహితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–1996 విద్యా సంవత్సరంలో కలిసి పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితుడు హుస్సేన్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో తోటి స్నేహితుడిని ఆర్థికంగా ఆదుకోవాలని పూర్వ విద్యార్థులు ముకుమ్మడిగా పోగు చేసిన రూ. 23500లు మంగళవారం స్నేహితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి నివాళి



మిర్యాలగూడ : రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



హాలియా : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

మిర్యాలగూడ : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశానికి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొచ్చి ప్రపంచ దేశాలతో పోటీపడేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ స్కైలాబ్‌నాయక్, గాయం ఉపేందర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిలుకూరి బాలు, తలకొప్పుల సైదులు, శ్రీనివాస్, అర్జున్, బక్కరెడ్డి, సురేందర్‌రెడ్డి, సోమయ్య, చాంద్‌పాషా, ఇమ్రాన్, అజయ్, జెల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ జీవితం యువతకు ఆదర్శం

హాలియా : అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హాలియా పట్టణంలో మాజీ భారత ప్రధాని రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సైదులు, నాయకులు శ్రీనివాస్, రమణయ్య, కృష్ణరెడ్డి, ముత్యాలు, సుధాకర్, మల్లారెడ్డి, చందునాయక్, శ్రీనివాస్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, వెంకన్న, నరసింహ, వెంకటేశ్వర్లు, రాంబాబు, అంజయ్య, రవి, కృష్ణ, గౌస్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కొండమల్లేపల్లి : ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌హెచ్‌ఆర్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్‌పాషా మాట్లాడుతూ ఆ ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి నరేష్, పెద్దిశెట్టి సత్యనారాయణ, కలకొండ నరేందర్, అల్తాఫ్, ఆరిఫ్, మల్లేష్, యాదమ్మ, రాజేష్, బొజ్జ నాయక్, శ్రీనివా స్, యాదగిరి, తుకారాం , మైనొద్దీన్ పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నాయకులు, సభ్యులు

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శత నామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

చివరి భూములకు నీరందిస్తాం



వరదకాల్వను పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలో ఉన్న వరదకాల్వ పరిధిలోని చివరి భూములకు నీరందిస్తామని ఇరిగేషన్ ఈఈ జి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దాచారం వద్దగల 65వ నంబర్ కాల్వను ఆయన పరిశీలించి మాట్లాడారు. వరదకాల్వకు గండి పడడంతో దిగువకు నీటి విడుదల చేయడంలో ఆలస్యమైందని తెలిపారు. నాగార్జునసాగర్ జలాశయంలో నీరు సమృద్ధిగా ఉందని, వరదకాల్వ ద్వారా మండలంలోని చెరువులను నింపి చివరి రైతులకు నీటిని అందిస్తామని రైతులెవ్వరూ అధైర్యపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విఠలేశ్వర్, జేఈ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్ల వలకు చిక్కొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సైదిరెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : విద్యార్థులు, యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ సైదిరెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెం మండలం దొండపాడులో గల డీవీఎం శ్రీవిష్ణు విద్యానికేతన్ హైస్కూల్‌లో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్‌పై పోలీసు కళాబృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ మోసగాళ్ల వలకు చిక్కవద్దని అన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయితే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, విద్యార్థినుల వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, పరిశ్రమ ఎస్‌ఓ రమేష్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రాజీవ్, హోంగార్డు శ్రీను, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, నాగర్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.